వలయును. సపత్నులయెడలఁ గన్నులుమూసికొనవలయును. వైరాగ్యమవలంబించి ముక్కుమూసికొనవలయును.

ఇందు — అట్లు నోరుమూసికొని పడియుండుటకు సహనశక్తి యేది ? ఇదివఱకదియుండెను. ఎన్నటికైన గుణముమారకపోవునా ? భర్తనేల నొప్పింపవలయును ? అని చూచిచూడనట్లుంటిని. క్రిందటి యొక్కసారియే కొంచెముకఠినముగ నాతనినెదుర్కొంటిని. ఇదివఱకుఁ దేఁబడిన కాంతలందఱు కేవలముంపుడుకత్తెలు. పాకలోని కుక్కల బిడారమునువలె గుడిసెలోని కోళ్లగుంపునువలె నేనంతలక్ష్యముగాఁ జూడలేదు కాని యీ నవీన నారీమణిని రాణిగాఁ జేయునను కింవదంతి వినినప్పటినుండియు నాసహనశక్తి చచ్చినది.

సుంద — అమ్మా! ప్రస్తుతబాధపడలేక గౌరవహానిని సహింపలేక — కడుపుడికి మీరిన్నిమాటలు చెప్పితిరికాని మీవైఖరినిజూడఁగ మీకు యదార్థమగు నసూయ హృదయమున జనించినట్లు నాకుఁ దోఁచుట లేదు.

ఇందు — సుందరీ ! నీకేమివెఱ్ఱి ! భర్తపరాంగనాలోలుఁడగు నెడల భార్యకసూయ లేకుండునా ? అది ప్రకృతిధర్మముకాని బలాత్కృతమా ? యదార్థమగు నసూయయని యంటివి. యదార్థమని కృత్రిమమని రెండా ?

సుంద — ఆ — మీ యసూయ సత్యమగునదికాదు. ఉంపుడు కత్తెలేకదా యని నేను వారిని గణింపలేదని చలింపకుండఁ జల్లగఁ జెప్పితిరే? అసూయావతి యట్లుండఁగలదా ! ఉండఁగలదా! నాభర్త — మాటవరుసకు — ఇంకొకదానిని దెచ్చుటవఱకెందులకు? చూచుటవఱకెందులకు? — తలపెట్టునంతమాత్రమున దౌడపైఁ బెట్టనా ?

ఇందు — ఔను. నీవట్లు చేయశక్తిగలదానవు. నాకట్టిశక్తి లేదు. కాని నీకున్న యసూయ నాకు లేకపోలేదుసుమా !

సుంద — శక్తి శక్తి యనుమాట నేను నమ్మను. మీకు లేని శక్తియేమి ? నాకదనముగనున్న శక్తియేమి ? అసూయయేశక్తి. కాలుచిచ్చుకంటె నది తీక్ష్ణమైనది. వెఱ్ఱికుక్కకంటె విషముగలది.

క్షోభము—హరిహరీ!—పగవానికైనవలదు. రాజుగారు చేపట్టిన యెడల నేదో యఖండవైభవమున్నదనియు, నంతఃపురములో నమ్మగారైనయెడల నసాధారణభోగమేదో యున్నదనియు నీపెద్దమ్మలాసపడి యిచ్చటికివచ్చి మగవానికి మొగముచాచి వెనుకతడకలచాటున జనపనారసంచుల తెరలచాటున నెత్తినోరు కొట్టుకొనుచున్నారు. ఎవరిమట్టునకు వారేనన్నుఁబిలచి "మాఘుఁడా! రాజుగారితో నన్నుఁగూర్చి చెప్పవా?" యని బతిమాలువారే. చెప్పిన యెడల నాజగదేకజారుఁడు ముందు సంతనుగూర్చి ముచ్చటించును. వీరినడుమ నేను దిరుగలేక పడు చున్న బాధ—హరిహరీ!—తనువుతోడనే కాని నివర్తించునని తోపదు. అదిగో! అప్పుడే యెవ్వతెయో నాకొఱకే కాబోలు వచ్చుచున్నది.

(సుందరి ప్రవేశించును)

సుంద—రాజమిత్రమా! నమస్కారము.

మా—నమస్కారమున కేమి కాని నీవెవ్వరిదాసినవో యెందు కొఱకువచ్చితివో వేగ చెప్పుము నాకుఁబనియున్నది.

సుంద—ఇదిగో! నావంక బాగుగఁజూడుము. నేనెవ్వరిదాసినో యానవాలే పట్టలేవా?

మా—నూటయేబదియొక్క యంతఃపురములున్న కనకపురిలో దాసికానవాలేమి? కిష్కింధలోఁ గోతుల కానవాలేమి?

సుంద—(మాఘుని చేయిపట్టుకొని) ఇటుచూడుము. కన్నులు తెఱచుకొని యిటుచూడుము. నన్నెఱుఁగనే యెఱుఁగవా?

మా—చేతినివదలుము. ఇదివఱకున్న దాసీలలో నాచేయి పట్టుకొని నాతోనింత చనవు తీసికొనిన దెవతెయును లేదే. నీవు క్రొత్త దాసివా యేమి?

సుంద—నీకేమి దృష్టిమందమా? బుద్ధిమందమా? నీవు నన్నొక్కసారియైనఁ జూచినది?

మా—ఎప్పుడు?

సుంద—నీవు మాయమ్మయింటికి వచ్చినప్పుడు నేను నిన్ను లోనికిరమ్మని చెప్పలేదా? ఉచితాసనమునఁ గూరుచుండఁబెట్టలేదా?

మీకుఁ దెలివితేటలు లేవే? తెచ్చితిరి! బంగరుఁ బెట్టితిరి! పురులఁ గట్టితిరి! పాతరగోతులఁ బోసితిరి! తీసి వ్రేలసరకులను—దిక్కుమాలిన పెంటను—సంతబైటితుక్కును—ఎలజాజితీఁగయేదో—యెలుకచెవి కూరయేదో, చెంగలువపూవేదో—చెంగలిగడ్డియేదో, పశువులకైనఁ దెలియునుగాని మీకుఁ దెలియకపోయెనే! ఇట్టి ప్రయోజకత బ్రద్దలైన నిన్నుఁ జెంపపై నిట్టియున్నందులకు—ఇంతరోషము వచ్చినదా? నిన్నుఁ జెంపపగులఁగొట్టవలయునా? చేతఁగాని వ్యర్థపుదానా! దగుదు నమ్మియుండి సిద్ధపడినందులకు నిండుప్రాణఁ జీల్చవలయునా?

మా—(కత్తియెత్తి) తలపగులఁగొట్టెదను. జాగ్రత్త! వంకరకూఁతలు రానీయకు. అంతఃపురస్త్రీలచేనైన రవంతమాటపడని నేను దాసిముండవైన నీచేతఁబడుదునా?

సుంద—అంతఃపురకాంతలా? అంతఃపురమనుమాట గౌరవము కాదుఁ దగులఁబెట్టుడు. దొంగకాళ్ళదారసాని యొకతె. ముండనామాల తాడిచెట్టు యొకతె. శాకినీపిశాచ యొకతె. ఇట్టివారే నీయంతఃపురకాంతలు! వారిచే నీవు నన్నులు పడయుటకంటె గాడిదచే నీవు తన్నులు పడుట నీకు గౌరవము. సిగ్గులేని మొగమునకు నాచూపేమి? కొట్టెదనంటివి. కొట్టవేమి? (నవ్వుచు) మొండిగాసుల పేరు పెట్టినవాఁడు కన్నులకుకుంటివాఁడు. తలపైఁ గత్తిపెట్టి పెట్టినవాఁడు కాసాధకుఁడు. కానీ!

మా—ఓసీ! మొండిముండ! నాకుఁ గోపముపోవ నవ్వువచ్చుచున్నది. నీవెవతెవే?

సుంద.—సిగ్గులేని వెఱ్ఱిమొగమునకు నవ్వే సింగారము కాదా? మాఘుండా! నీవు కోపమును విడువుము. నీకొఁగొన్ని సంగతులు చెప్ప వచ్చితిని. నేఁ జెప్పినట్లు చేసితివేని రాజుగారికి భీష్టసిద్ధియగును.

మా—కాని ముందు నీవెవతెవో చెప్పుము.

సుంద—నడువీధిలో మనము ఇట్టిమాటలాడుకొనుట బాగుండదు. అదిగో! ఆ వేఁపచెట్టునీడకుఁ బోవుదమురా? (చేయి పట్టుకొనును) (వేఁపచెట్టునీడకుఁబోవుదురు.)

తప్పుగాదా? మాతాతసంగతి నీవ్రువినియుందువు. ఏదోచూచి రాజుగా రిచ్చినదేదో తీసుకొనుటయే కాని కనుచాటున స్వతంత్రించి యొక్క ప్రాంత బట్టమీఁదగాని, యొకపంచుమీఁదగాని యట్టె చేవైచి యెఱుఁగఁడు. మాజాతిలో నతఁడు సత్యహరిశ్చంద్రుఁడు. ఇతరులవంటి యల్లరిచిల్లరి సంప్రదాయములలోనివారము కాము. మా తాతగారి పేరిటివాఁడనే నేను. కాని—నీపేరేది?

సుంద—సుందరి.

మా—సెబాస్. పేరికిఁదగినరూపమున్నది. రూపమునకుదగిన తెలివియున్నది తెలివికిఁదగిన తెగసీలుగున్నది. దానిని మించినదొంగ తనమున్నది. అవతారస్వరూపమువలె నున్నావు. సుందరీ! ఒక్కటే మాట! నీతో నాలోచింపకుండ నేపనియుఁ జేయను, ఇదివఱకుఁ జిరకాలమునుండి యదేపసగఁ బరిశ్రమము చేయుచున్న విద్యయగుటచే నంతకుఁదగినపాండిత్యమే లభించినది కాని కల్పన కుదరదు లే. నీసాహాయ్యము నాకున్నయెడల దిగ్విజయము చేయఁగలనను ధైర్యమున్నది. చూడు. ఈకృత్యము చేయు నాకు దినదినము గండమే. ఏనిముసమెవ తెను సమకూర్పలేకపోవుదునో యానిముసముననే రాజాగ్రహము. వెనుకఁగూర్చిన కూర్పులన్నియు గోదావరిలోఁ గలియవలసినవే. బ్రదుకుమిగుల నస్థిరముగ నున్నది. సుందరీ! క్రొత్తరాణినిగూర్చి నీవు నడువుమన్నరీతిగా నడచెదను.

సుంద—ఉత్తరమిదిగో! తీసికొందువా?

మా—ఆ! తీసికొనవలసినదే—కాని—ఏమో! ఎందులకు? అది మీరాణిగారికే గదా! ఆమెకు నీవే చూపించి—అయిన నెందు కులే? నాచేతికే యిమ్ము.

సుంద—నీయిష్టమెట్లో యట్లే కాని—రాజుగారికి మనమైత్రిని గూర్చి చెప్పుటయెందులకు?

మా—అబ్బే! దాని యగత్యమేమున్నది? అయినను వీలు వెంబడి నాలోచింతును—దానికేమికాని—మఱియొక—

సుంద—అదేది?

కోశములు కనఁబడీకనఁబడనట్లు కానఁబడెను. నాకొడలప్పుడు జలదరించెను. నాయొద్ద నెవ్వరును లేరు. చేతిలోని చెంబుదానిపైఁ బడవైచితిని. గప్పుమని యదిమాయమయ్యెను. కెవ్వవని నేనొక్క కేకవైచి కొయ్యయైతినఁట!

మా—అమ్మయ్యో! నిజముగానే?

సుంద—దయ్యాలకొంపయని నీతో మొదటనే చెప్పలేదా?

మా—ఇఁకజాలు. ఇఁకఁమీయింటి కొక్కటే నమస్కారము. ఇదిగో! ఈయుత్తరము నీవేతీసికొనుము (ఇచ్చును)

సుంద—అయ్యయ్యో! నీవురాకుండినవెట్లు? ఈదిక్కుమాలిన భయమువలన నీవు రా మానివైచినయెడల మాబ్రతుకు లడుగనక్కఱలేదు.

మా—నేనువచ్చుట యెందులకు? రాజుగారియాజ్ఞయో లేఖయో నీయొద్దకుఁ జేర్చెదను. అదినీవు మీరాణీగారియొద్దకు జేర్పుము. భూతమనఁగ మాత్రము నాకావైపుబుద్ధియెక్కదు. నామేనమామ నొక కామినిపట్టి పీల్చిపిప్పిచేసినది. అతఁడాలాగే యెగిరిపోయినాఁడు. పెద్దవాఁడను నీపుణ్యమాయని బ్రదికియుందును. నేనురాజునకు వేడుకచెలికాఁడనైనట్లు నీవునాకు వేడుకచెలికత్తెవు.

సుంద—ఇటులైన మాయమ్మకీలేఖయేదో కనబఱచి యామె యభిప్రాయమేదో చెప్పుమందువా? నీవెప్పుడు నాయొద్దకువచ్చెదవు?

మా—మీయింటివఱకైన నిఁకరాఁదలఁచుకొనలేదే! నాలుగు బారలప్రొద్దుండఁగ నేనీవేఁపచెట్టుక్రిందికివచ్చెదను. మఱ్ఱిచెట్టుక్రింద గౌతమునకు బుద్ధత్వమువచ్చినట్లు వేఁపచెట్టుక్రింద మాఘునకు నీతో మిత్రత్వమువచ్చినది. ఇదే మనసంకేతము.

సుంద—సరే. పొమ్ము. (ఇద్దఱునిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.

రిక్తుఁడను. పెద్దవాఁడను. కుటుంబికుఁడను. అంతవారమగు నెడల—ఆ మూఁడుముళ్లకాలమందు ఏదో యొక్కభూమి—ఏది!—ఈనాముగా—మా రాజుగారు నన్ను లక్ష్యపెట్టరు లే—మీయమ్మగారితోఁ జెప్పి—ఈవృత్తిలోఁ దిరుగుచున్నానని—ఏది—వ్యవహారజ్ఞానము లేనివాఁడను గానుసుమా! రాచయొరుగులు దిద్దఁగలవాఁడను. ఇంతేకాక పంచకావ్యపరిచయము కొంచెముగాఁ గలవాఁడను. దానిమీఁదటఁ దెలుఁగులలోఁ గొంత సాహిత్యము కుదిరినది. ఆపైన మా తాతగారిపద్ధతిగా జననీకటాక్షమువలనఁ జల్లని కవనధోరణి కొంత పట్టుపడినది. ఇదిగో! నీవుచేయునుపకారమునకు నీఋణము, మీఁద నుంచుకొనువాఁడను గాను. సుందరమాఘమను శృంగారప్రబంధమును జెప్పి నీకాచంద్రార్కమగు కృతి నిచ్చెదను.

సుంద—ఇదివఱకున్న మాఘకావ్యముమీఁద నిది పైపెట్టు కాఁబోలునేమి ?

మా—అబ్బో! నీకుఁ గావ్యపరిచయము బాగుగానే యున్నదే!

సుంద—నామాట కేమిగాని—నిజముగా నీవు కవిత్వము కట్టఁగలవా ?

మా—ఎన్నియేడుపు లేడువనిదే యిందులో దిగితినా? సన్న్యాసయ్యగారిశిష్యుఁడనై మొదటఁ గొంతకాలము యోగాభ్యాసముచేసితిని. అది బెడిసికొట్టుటచేఁ దరువాతఁ బాగచుట్టలవర్తక మారంభించితిని. దానిలోఁ బెట్టుబడి గిట్టకపోవుటచే నింతకంటె సుఖమైన జీవనము లేదని కవిత్వములోఁ బడినాను. కాని, గణసంధానబాధపడలేక రసికాహ్లాదకత్వమున సమీపవృత్తియగుటచేత గణికాసంధానములోనికిఁ జప్పునఁ దప్పుకొన్నాను. కాని—చప్పున నేను గోటలోనికిఁ బోకుండు నెడల నామాన ప్రాణములు దక్కవు. పోదునా ?

సుంద—మఱియొక్కమాట. మొదటిరాత్రికావున మిగుల లజ్జచే మా రాణిగారు రాజుగారితో నేమియు మాటలాడరు. ఆమె పక్షమునఁ జెప్పవలసిమాటలన్నియు నేనే చెప్పెదను. ఈరాత్రి మట్టునకే యీనియమము. ఈసంగతి రాజుగారితో—

సుంద——(తనలో) అయ్యో కీ(క బురుమపాణిగ్రహణమే తరువాయి.

ఇంద——(తనలో) ఆహా! రాజా! విచ్చేసితివా? నీ విపరీత చర్య భార్యకుఁ గనబఱుచుట కింత శ్రమపడి, గాఢాంధకారమున నేంచేసితివా? సెబాస్. నీకు భార్యయం దెంత దయ!

సేతు——ఓరిమాఘూ! చేయి పట్టుకొననేల? విడువుము. మా కీ ప్రదేశము నూతనమా? మాకిట్లువచ్చుట నూతనమా? మా కీవ్యాపారము నూతనమా? కాలచక్రము దేవుని చేతితోఁ దిరుగునట్లు కాంతా చక్రము మాకంటితోఁ దిరుగుచున్నది. హె. హె. హె. (నవ్వును)

మా——బాబూ! ఈ రాత్రి వెనుకటిరాత్రుల వంటిది కాదు బాబూ!

సేతు——ఎందుచేతరా?

సుంద——(తనలో) మే మిచ్చుట నుండుటచేత.

మా——మబ్బు దట్టముగఁ బట్టుటచేత గాఢాంధకారముగ నున్నదికాదా బాబూ!

సేతు——మబ్బుపట్టనీ వర్షము కుఱియనీ——పిడుగులు పడనీ——మబ్బునకుఁ బట్టు విడు పున్నదికాని మా కా పట్టు విడుపు లేదు. పట్టినయెడల నొక్కటే పట్టు——ఎంత పట్టు లేనియెడల నేడుకోర్జముల కొప్పుల నొక్క పిడికిటిలోఁ బట్టఁగలము! ఆఁడుదానిని వశపఱచుకొను తెలివియే యన్ని తెలుఁవులలోను బింకమైనది. అది యున్న వానికిఁ బ్రపంచమంతయుఁ గరతలామలకము.

మా——మా బాబు భూలోకబృహస్పతి! ఏమి బాబూ!

ఇంద——(తనలో) ఛీ ఛీ!

మా——నిజమేకాని బాబూ! ఈ క్రొత్తరాణి బాబూ! అట్టె యిట్టె లొంగునని తోఁపదు బాబూ!

సేతు——పెంకితనము మాయొద్దనా? అంత తెగనీలిగినయెడల మేము వెనుకముందుఁ జూతుమా? ఆఁడుదాని పెంకితనము చేతఁగాని ఫందయొద్ద——దయాదాక్షిణ్యము లేడ్చినపిఱికివానియొద్ద-మంచి చెడ్డ

యమును గుర్తెఱిఁగి దూర మాలోచించుకొనుమందును.

సేతు—సుందరీ! ఆలోచింపకుండ—మంచిచెడ్డ లెఱుఁగకుండ నంత తొందరతో మాటలాడెద వేల ?

సుంద—ఆలోచించుటా ! అది యెవరి కున్నది ? మంచి చెడ్డ లెఱుఁగుటా ! అది యెవరికున్నది ? శాంతియా ! అది యెవరికున్నది? ఇదిగో ! ప్రభువులగు మీరు చెప్పిన విద్యయే మీ ప్రజలలో నిట్లు ఫలించి ప్రకాశించుచున్నది. నేను బానిసనుగావున నా వ్యాపారము వట్టిమాటలతోనే తేలిపోవుచున్నది. మీరు ప్రభువులుగావున మీ వ్యాపారము గట్టిచేష్టలలోఁ బ్రజలను ముంచుచున్నది. గురువుగారు సానిని గూడినప్పుడు శిష్యుఁడు జావళిఁ బాడినఁ దప్పా ? ప్రభుఁడు త్రాగుబోతైనప్పుడు బానిస వదరుబోతగుట తగదా ?

సేతు—అట్లు కాదు. బానిస నోటిచురుకుగలది యగునెడల ప్రభుఁడు చేయికఱుకుగలవాఁడగుటతగదాయని పలుకుము. జాగ్రత్త.

సుంద—అదియొక్కటియే మీయోగ్యతకు మానహానశక్తికిఁ దగువాయిగ నున్నది. ఉఁ. కానిండు వలదన్నవారెవ్వరు? ఏమిప్రభుఁడవు? ఏమిసరసుఁడవు? ఏమి యింగితజ్ఞుఁడవు? ఏమిలలితుఁడవు ! లోకమునముందుపురుషులు ప్రేమచేఁ-బౌరుషము చే-రూపము చే-ధనము చేఁ గాంతలనాకర్షించుకొనుచుండ మీరాసాధనముల వర్జించి చేతికఱ్ఱచేఁ-గాలిముచ్చెచేఁ గాంతలను బ్రోగుచేయుచున్నారు. మహమ్మదుగారు కత్తిమొనను మతవృద్ధిచేసినట్లు, కఱ్ఱపొన్నున మీరు సతివృద్ధిచేయుచున్నారు. ఓ! జెబ్బపుష్టిసరసము—జబర్దస్తి విటత్వము. మార్జాల మదనవిలాసము !

సేతు—(అప) మాఘూ! ఈ ముండ నన్నుమించినట్లున్నదోయి! ఇది యింత చెడవాగినను నాకుఁ దీవ్రమగు కోపమే రాకున్న దేల ?

మా—(అప) బాబూ ! అంతయేగాదు. సాగదీసినన్ను దాడపైఁ గొట్టినను నాకు దీనిపైఁ గోపము రాలేదు బాబూ !

సేతు—(తనలో) కోపము నభినయింతును. (ప్రకాశముగ) నీవెక్కడ? నేనెక్కడ? వదఱుబోత! నేను రాజునని మహాగౌరవస్థాన

మనని కాసంతయైన నాలోచింపకుండ నోటికివచ్చినట్లెల్ల వదరెదవా?

సుంద — గౌరవస్థానమా? జీలుగుబెండునకున్న గౌరవము కాకి యీఁకె కున్న గౌరవము పరకాంతనుజూచి పండ్లిగిలించిన ప్రభువున కెక్కడిది? బానిసక్రింది బానిసయైన నాతని నెత్తిపైవాఁడు. చపలత లేని యుప్పరివానినెత్తిపై మట్టితట్ట చపలుఁడగు చక్రవర్తి నెత్తిపైఁగిరీ టముకంటె నెక్కువది. వెకిలిరాజు చేతిఖడ్గము వెట్టిగొల్లని పంగలకఱ్ఱ కంటె నెక్కువదికాదు. కావున గౌరవలాఘవప్రశంస మీరు సేయఁ దగదు. నావంటిదానికొఱకు మీరు చేయిచాచినప్పుడిఁక మీకు ఘనత యేలోకముననున్నది? యాదృచ్ఛికముగ నిప్పుడు మీ రీయుత్తమ కాంతను హరించితిరికాని, యిదివఱకు బుద్ధిపూర్వకముగ మీరు చేరఁ దీసినదంతయుఁ జేఁతపెయ్యల బిడారమేకాదా! ఎట్లైనను బరకాం తను జపలతతోఁ జూచుటయొకటి, పరువుసర్వాంగకముగ జచ్చుట యొకటియునా? ఈవృత్తిచేసికొను నాకంటె మీరు వ్యాపారబాహు ళ్యమున నెక్కువయేకాని గౌరవమున నెట్లెక్కువ? దాసినైన నేనే మిమ్ములక్ష్యపెట్టనప్పుడు మారాణియైన యీమె నిన్ను గణించునా? మే మెందులకైనఁ దెగించియున్నాము. కావున దూరమాలోచించు కొని మఱి మాటలాడుము.

మా — (అప) బాబూ! మదనకళామహామహోపధ్యాయు లైన మీకు నేను జెప్పఁగలవాఁడను గాను. బాబూ! ఎదురెత్తుగ వచ్చుచున్నదని సందేహింపకుఁడు బాబూ!

సేతు — (అప)

గీ॥ లలితశృంగారరసనదిఁ జెలఁగుమారు
వళ్ళు దొంగయూబులు బలుసుళ్ళు నేస్త
టీఁత నెఱజాణ గణియించునే తుపాకి
పిక్కకెదురుగాలి విసరు లెక్క గలదె?

(ప్రకాశముగ) సుందరీ! ఆలోచించుకొని మఱిమాటాడుమని చెప్పి నావు. ఆలోచించుకొనునంశ మిదికాదు. ఇది బుద్ధితోఁజేరిన వ్యవహా రమేకాదు. అట్టియట్టి యడ్డులేకుండ నాశుకవిత్వమువలెఁ బోసీయు

ఇందు—(తల యూఁపును.)

సుంద—మా యమ్మ శిరశ్చాలనమున సంగీకృతి తెలిపినది.

సేతు—సెబాస్! ఇఁక నేమి? ఇఁక మేము భార్యాభర్తల మైతిమి. వివాహ మనునది వట్టి వేడబము. నిరుపయోగమైన తంతు సుమా! ముడిపడవలసినది మనసులోఁగాని మెడలోఁ గాదు. అది టకుట్టనఁ బడినది. ఇఁకఁ జప్పునఁ గౌఁగిలించుకొనుట కభ్యంతర మే మున్నది? (చేతులు చాఁపును.)

సుంద—(చేతులు త్రోచివైచి) ఆగు. ఆగు. వివాహమే యభ్యంతరము.

సేతు—అది యగునంతవఱకు కాఁగఁదరమగునా? ఆఁకలి చుఱచుఱలాడుచున్నది. ఎదుట బంగారుపళ్లెరములోఁ బంచభక్ష్య పరమాన్నములతో వడ్డనమై యున్నది. నోరూరుచున్నది. వెంటనే భక్షింపక వెట్టివాఁడైన నూరకుండునా?

మా—మా బాబుది యెంతసేపు మాండవ్యమతము. ఏమి బాబూ!

సుంద—రాజా! ఆఁడుదాని మొగ మెఱుఁగనివాఁడువలె నంత తహతహపడెద వేల?

సేతు—ఉన్న సొగసే యది. ఉత్తమపురుషుల కుండఁదగిన గుణసంపత్తియే యది. వారిప్రకృతు లతిగంభీరములు. దిగినకొలఁది లోఁతు. తిన్నకొలఁది యాఁకలి! పూడినకొలఁది గోయి! పందెపు గుఱ్ఱమునకువలెఁ బరుగెత్తినకొలఁదిఁ బౌరుషము. ధారాకవితవలె విడినకొలఁది వేగము. అల్పుల శృంగారము వలె మాది తాటాకు మంట కాదు. ఇది వంశదహనము. అంటుకొన్నకొలఁది మంట. తడవైనకొలఁది దాహము. ఉత్తమపురుషశృంగారములోనున్న పెద్దపుట్టి మునుకయే యిది. లేకుండిన నింత తహతహపడుదునా?

మా—శృంగారరసములో మాత్రము మా బాబు పెట్టినది భిక్ష. ఏమి బాబూ!

సేతు—అటులైన—వివాహమగువఱకు నొక్క ముద్దయినఁ

వలెను. మీరు ప్రతిపాదించిన బహుత్వము మాకసమ్మతము. ఈమెను మీరువిధ్యుక్తముగా వివాహమాడు నెడల నిద్దఱు రాణులుందురు. అది పనికిరాదు. ఆమెయైననుండవలయు నీమెయైననుండవలయును.

ఇందు—(తనలో) సుందరి కష్టజీవనమో సుఖమరణమో తేలఁగల యంశము నడిగినది. గుండెలలో నగ్ని పర్వతము పగులుటకు సిద్ధముగనున్నది.

సుంద—ఈమాత్రపు టంశమునకు మీరింత యాలోచించు చున్నారెందులకోయని మా రాణి మీయనురాగమునందు విశ్వాసము లేక తహతహ పడుచున్నది.

సేతు—మనకాలోచన మెంత మాత్రము లేదు. ఆవేశ ప్రధాన మగునంశ మాలోచనీయము కానేరదు. మొదటికిఁ హృదయము బానిస కానేరదు. కారణబద్ధమది—కౌతుకబద్ధమది. క్రొత్తయావ కాయ వచ్చినప్పుడు ప్రాఁతదాని నెవఁడు మూరొ/ ను? పచ్చి వాలుగ వచ్చినప్పు డుప్పుచేఁప నెవఁడాదరించును?

ఇందు—(తనలో) హా! భగవంతుఁడా!

సుంద—ప్రాఁతదాని నాదరింపకపోవుటయే కాదు. దానిని బూర్ణముగ విడిచిపెట్టవలయును.

సేతు—దానిపేరే యది. అంతపూర్వాచారపరాయణ నిర్భాగ్యులము కాము. కౌమారము విడిచిపోయినప్పుడు కదా యౌవనము రావలసినది. అట్లు కాలవైఖరి ననుసరింపలేని యప్రయోజకులము గాము

మా—మాబాబు గొప్పవివాహసంస్కర్త, ఏమి బాబూ!

సుంద—(అప)అమ్మా! తూలిపోవుచున్నావేమో నన్ను గట్టిగ బట్టుకొనుము.

ఇందు—(అప) తూలిపోవుటకు నేనేమి పిటికిదాననా? అనుకొనినంత యేమింటిని. ఆకస్మికోపద్రవమేదియు లేదే. ఇఁకవింధ్యాద్రివలె నిలువఁబడెదను. దావానలమంటుకొననీ—పిడుగులుపడనీ—చెక్కు చెదరుదునా? ఇక్కడకు మంగళసూత్రవిచ్ఛిత్తియైనది. నేనిఁక రాణి నిగాను. ఆఁడుదాననుగాను, నరజన్మనుగూడఁగాను. పూలదండ

ఇందు — కాని సూత్రధారోద్యోగము నీయందు నిలిచియున్నది కాదా ?

సుంద — అది నిజమే. ఇంతవఱకు మనమనుకొనిన మాటలనే నీవామెను బ్రమాదము లేకుండ నడుగవలయును.

ఇందు — తప్పునప్పుడు మొదలందించుటకు నీవు సిద్ధముగనే యుందువు కాదా ? ఇఁక సందేహ మేమి ?

సుంద — అటులైన రమ్ము ఇటు. ఇటు. మిగులఁ జీకటిగా నున్నది.

ఇందు — చూడు. రాజుగారి కాయుత్తర మందఁ జేసితివి కాదా?

సుంద — మాఘున కిచ్చి రాజుగారికిఁ బంపితినని నీకిదివఱకే చెప్పియుండ లేదా ?

ఇందు — నామనస్సునందు మిక్కిలి భ్రమించు చక్రమునందు వలె నేదివైచిన నది తూలి పడిపోవుచున్నది. రాజుగా రీసరికి సంకేత స్థలికి వచ్చియుండునా ?

సుంద — వచ్చుటయు నైనది. అతఁ డున్నగదికి బీగము వేయుటయు నైనది.

ఇందు — ఇంతవఱకు రవంత మంచిపనియే జరిగినది. కల్యాణావేశము కారాగృహప్రవేశములోనికిఁ బరిణమించినదా. కానీ !

సుంద — అతఁడట్లు బద్ధుఁడై యుండనియెడల మనమీామె నెట్లు చూచి మాటాడవచ్చును ? అందుకొఱ కాపనియే దీనికంటె ముందుఁ చేయవలసి వచ్చెను.

(నేపథ్యమున)

ఎవరామాటలాడువారు ?

సుంద — ద్వారరక్షకా ! చప్పునఁ దలుపు దెఱువుము.

(నేపథ్యమున) వీలు లేదు పో.

సుంద — నీగొంతుగోయ ! రాజుగారువచ్చినారురా !

( తెర యెత్తఁగ గ్రొత్త రాణి ముంగిలిద్వారరక్షకుఁడగపడును.)

సుంద—అన్ని ద్వారములు బాగుగ రక్షింపఁబడుచున్నవా?

ద్వార—దండము దండము బాబూ! క్షమింపవలెను. గుర్తు లేకపోయినది. ఈఁగకైన నవకాశమీయకుండఁ గాచుచున్నాము.

సుంద—ద్వారరక్షకా! నీవు ముందు నడచుచు బాబుగారికి దారిచూపుము.

ద్వార—చిత్తము బాబూ! దయచేయుఁడు; లేరా? రాజుగారు దయచేసినారురా! నీసిగఁగోయ! బాబూ! ఇటు ఇటు. ఈ ద్వారముదాఁటి మేము లోపలికిరా వీలులేదు బాబూ!

సుంద—సరే! నీవు నీతావునకుఁ బొమ్ము.

(ద్వారరక్షకుఁడు నిష్క్రమించును.)

ఇందు—సుందరీ! ఈయింటిలో దాసి యెవతెయో యెఱుఁగుదువా?

సుంద—ద్వారరక్షకుఁడు చెప్పినమాట యసత్యముః కాదు. పైగాలి లోనికి లోనిగాలి పైఁకి బోకుండునట్టి నిర్బంధమిట జరుగుచున్నది. దాసి యున్నదో లేదో ఉండక [illegible] దిమొట్టి స్వభావము గలదియో యేమియుఁ దెలియుట కవకాశము లేదు. ఇదిగో తలుపు వైచియున్నది. ఈయుతెర యెత్తెదను (అట్లు చేసి) అమ్మా! లోనికి రమ్ము.

(లోపలి తెర యెత్తగ నొకపెద్దగదియు దానిలో నొకయరయు గనఁబడును.)

మహారాజచంద్రమా! మీరీపీఠముపైఁ గూరుచుండుఁడు.

(రాణి కూరుచుండును.)

[illegible] ప) అమ్మా! అదిగో యొక [illegible] పై [illegible] నిద్రించు[illegible]న్నది. దానిని లేపనా?

[illegible]—ఆవ్యక్తిదాసియేనా?

సుంద—(చూచి) అమ్మా ఇదిదాసి[illegible] ఇదిగో [illegible]చెప మోటు[illegible]లచేత నరచేతులలో జిన్నకా[illegible] కాచ[illegible] ఇవిగో గోళ్లుకొ[illegible] చమరిగినవి. [illegible]ర కాళ్లుకూడఁ గొంచెము గఱుసు దేరియున్నవి

కన్నతికపుఁ బెండ్లికొడుకు కట్టినతాళియిదిగో! అదిగాకవైఖరిచూడఁగఁ బిల్లలతల్లివలెఁ గనుపట్టుచున్నది. అక్కా ! అక్కా ! పలుకవేల? చావలేదుకద !

ఇందు—అట్లు గుజ్జుతీయుచుండగనే.

సుంద—చూచితివా ? ఒడలిపైఁబైటయైన నెఱుఁగకుండ నెట్లు నిద్రించుచున్నదో.

ఇందు—పాపము. కొంచెము సవరింపుము.

సుంద—(అట్లుచేయును) అంతఃపురరక్షకై యిట్టిదాసులుండిన వినియోగ మేమున్నది ? ఒడలిగుడ్డయైన నెఱుఁగకుండ నిద్రించు చున్నది. నే ననఁగూడదు కాని యొక్క-మాయింటఁబుట్టినది తప్ప రెండవది దాసివృత్తి కర్హురాలుకాదు.

ఇందు—విశ్వాసమనునది తనువుతోఁ బుట్టవలయును గాని తలయెత్తు వరాలు దిమ్మరించిననైనఁ గలుగునా ?

సుంద—నా తెక్కలు చల్లగానున్నయెడల నేను లోకము మీఁదబడి నెత్తివాయఁగొట్టి యిల్లునించుకొనవలయునుగాని మీరి చ్చిన నాకెంత? ఈయకపోయిన నాకెంత? అదిగాక యంతఃపుర దాసుల జీతాలసౌభాగ్య మెవరెఱుఁగనిది? కాని, కావలసినంత స్వతం త్రత, కావలసినంత రాఁబడికల కల్పవృక్షమువంటివృత్తి నిట్టిదౌర్భా గ్యాలుచేరి ధ్వస్తముచేసినారు. లే! పెద్దమ్మ లే. (చేయిపట్టిలాగును)

సంపంగి—(ఒడలువిఱచుకొనుచు)డొంకికట్టిపెట్టి లాగినప్పుడే రాలినది. (సంపంగి లేచును.)

ఇందు—(కలవరించుచున్నది.)

సుంద—ఈలాగునఁ గొప్పుపట్టి యీడ్చినప్పుడే లేవవలసినది. (లాగును.)

సంపంగి—(లేచును.)

సుంద—మహారాజుగారు ! లేచి నిలువఁబడు.

సంప—(నిలువఁబడి) అమ్మయ్యో ! (పాఱిపోవును)

సుంద—(సంపంగి నోరుమూసి రాణికత్తెకు జూపించును.)

సంప—ఏమి? ఏమి?

సుంద.—మీరాణి?

సంప— గంటలా? మాకేమి గడియారమా? మన్నా?

(నే పథ్యమున) నన్నడుగువారెవ్వరు?

సుంద—అమ్మా! మీదాసురాలను. ఇటులొకసారి నిద్రాభగంమునకోర్చి దయచేయుఁడు.

(మానవతి ప్రవేశించును.)

మాన—నన్నుఁ గూర్చి యడిగినవారెవ్వరు?

సంప—అమ్మా! అమ్మా! ఎవ్వరోవచ్చినారు.

సుంద—అమ్మా! నేనే. ఇట్లుదయచేయుడు. (తనలో) తిరుగ లోనికిఁబోకుండ నీమె వచ్చినద్వారపుఁదలుపునకుఁ దాళము వైచెదను.

(అట్లు చేయును.)

మాన—(రాజవేషమునసున్న ఇందుమతినిజూచి యదరిపడి సుందరితో) లే. దారిలో లే. (వెళ్లిపోవుచు) ఆతలుపువైచెదవేమి?

సుంద—అమ్మా! తొందరయేల? కోపపడకుము. అదిగో! మహారాజుగారు. ఆయనను ప్రసన్నదృష్టినిజూచి యారాజ్యము మమ్మునాతని నేలుకొనుము.

సంప—(అప) అమ్మా! రవంతసేపు మిరియాలపేరని, రవంత సేపు కూరకుండ యని పలుకుచున్నారు.

మాన—(సంపంగిచాటునకుఁబోయి మేలిముసుఁగు వైచుకొని నిలువఁబడును.)

(తనలో) ఎట్టిగతి తటస్థించినది! హా భగవానుఁడా! నేనేమి పాప మొనర్చితినని నన్నిట్టికష్టములఁ బెట్టుచున్నావు! నీదయతక్క నన్యమగు నేదియు నపేక్షింపలేదని యెఱుఁగవా? అట్టిచో దయ చూపకపోవుట సరికదా మిక్కుటముగ బాధపెట్టుచుంటివా? కాని! నీయిష్టము! నీవిచ్చు బాధకూడ మహాప్రసాదముగనే భావింతును.

సుంద—(అప) అమ్మా! ఊరకుందువేల? చొరవతెచ్చుకొని రాజపాత్రము నభినయింపుము. క్రొత్తరాణినిజూచితివా? ఎంత

సుంద——లోనుండి తలుపు తన్నుచున్నాఁడు. నలువదిరానున్న తరువాత నెన్నిపాట్లుపడకుండఁ బదునాలుగేండ్లక్రొత్తపెండ్లికూఁతురు ప్రక్కలోనికి వచ్చుననుకొంటిరి? బాబూ! తన్నుకొనుఁడు ఇంకను దన్నుకొనుఁడు.

(కొట్టులోనుండి) ఇంక నేనఁలవ లేనురోయి! గొంతుత్రాళ్లు తెగి పోవుచున్నవి రోయి! తలుపుతీయరోయి! తీసినవారి కర్ధరాజ్యమిచ్చె దను. ఓహో యి! ఓహో యి!

సుంద——(తనలో) రాజా! తలుపుతీసినవారికి రాజ్యమిచ్చె దవా? ఇచ్చినయెడల నీఁకముందు రాణులసంపాదన మెటులు? ఈ చెకుముకికాళ్ల వారు——ఈచెంపవెండ్రుకలవారు—నీమొఖాసానుజూచి వచ్చినవారనుకుంటివా? —— నీమొగమును జూచివచ్చినవారను కొంటివా?

(కొట్టులోనుండి గట్టిగ) ఏమిరోయి! ఎవరురోయి! ఎక్కడ రోయి! అయ్యయ్యో! అయ్యయ్యో! రాజ్యమీఁయకపోయినయెడలఁ జండాలుఁడనురోయి! ఇదిగో! వచ్చుచున్నాను.

సుంద——(తనలో) రాణిని వదలుదు నన్నప్పుడే యంతవాఁడ వైతివి. ఇప్పుడు దిరుగననుట యెందులకు?

ఇందు——సుందరీ! పాపము. గట్టిగఁజిక్కుకొనినాఁడుసుమా!

సుంద——రాజా! రాజ్యమిచ్చుచుంటివి. సంతోషమే ఉంచు కొన్న యీపాపటపటాలమంతయు నెవరికీయఁదలఁచితివో పనిలోఁ బని——యదిగూడ నిప్పుడే తేలనీ. పూర్వార్జితమైన ప్రభుత్వమొక యెత్తు——స్వార్జితమైన విటత్వమొకయెత్తుకాదా?

(కొట్టులోనుండి) ఎవరురోయి? నాగొంతుత్రాళ్ళుకొనిపోవుచున్న దిరోయి! కనులు చీఁకటులుపడుచున్నవిరోయి! ఇఁకను జచ్చిపోవు దును. బాబూ! బాబూ! ఎవరైన వచ్చి రక్షింపరోయి బాబూ వా! వా! వా! వా!

ఇందు——సుందరీ! అదియేమి వా వా వా యనుచున్నాఁడు.

సుంద——అమ్మా! నోటిపైఁ జేయివైచి వా వా వా యని

నాభర్తకు నాపైఁ గోపము హెచ్చిపోవుచు నేయుండెను. బతిమాలు కొనినంతకాల మతనికి బిఱ్ఱబిగింపధికముగ నేయుండెను. ఒదిగియుడఁగి మడఁగియున్నంతకాల మాతఁడు నెత్తికెక్కి త్రొక్కుట వదల నేవదలఁడయ్యెను. నీవే గతియని మ్రొక్కినంతకాలము కోటలోనుండి నన్ను గెంటివైచుటకే ప్రయత్నించెను. మోసమునఁ బడఁదీసి బంధించుటతోడనే భర్తస్వాధీనుఁడయ్యెను. నేనే ధర్మపత్నినైతిని. క్రొత్తపెండ్లికూఁతురు శత్రువయ్యెను. ఆహా! మోసమెంతమహిమముగలదియో! వగలాఁడియైన యాఁడుదిగాని భర్తను వశపఱచుకొనలేదు కాఁబోలు! టక్కులాడియైన యిల్లాలుగాని మగనికి ముక్కుత్రాఁడు పోయలేదు కాఁబోలు! ఈకాలములో నాఁడుది యట్టినైజముకలదిగా నుండవలయును గాఁబోలు! కాక యట్టిదానినే కాని మగవాఁ డపేక్షింపఁడు కాఁబోలు! వాని నైజమది కాఁబోలు! ప్రపంచజ్ఞానములేని నాకే మైనఁ దెలియునా? యేమ్మునా?

సేతు—చూడు! దాని నెత్తి వాయగొట్టి నాముద్రికను దీసి కొంటివా?

ఇందు—తృణప్రాయముగ రాజముద్రికను నీవీయఁగలవుకాని నేను దిరుగఁ దీసికొనకుండ నుండఁగలనా?

సేతు—ఆహా! ఈకార్యమువలన నారాష్ట్రమునుగూడఁ గాపాడితివి! నీకు నేను సర్వథా విధేయుఁడను. త్రికరణశుద్ధిగా దైవముఖమునుజూచి చెప్పుచున్నాను. కాని, ఇదిగో! ఇంటికిఁబోయి దాసి తల పటికివైచినఁగాని నాకుఁ గసితీఱదు.

ఇందు—ఇదివఱకు దానిసేవకుని జంపితివి. అదియే తప్పుగా నుండ నిప్పు డంతకంటెఁ దప్పొనర్చుటెందులకు?

సేతు—అది నన్ను మోసముచే నిట్లు బంధించునా?

ఇందు—(తనలో) బంధించినదానను నేనైయుండ దానికి శిక్ష తగునా? (ప్రకాశ) నాథా! దానిని నీవిటకుఁదెచ్చి నీహవేలీలో బంధింపలేదా? ఆమె నిన్నుఁ దిరుగబంధించి పగదీర్చుకొనుటతప్పా? పగదీర్చుకొనుట కవకాశమున్నప్పుడు భార్యయే యూరకుండదు

# బెజవాడ, సరస్వతీబుక్ డిపో వారి

## స్వంత ప్రచురణములు

### స్టేజి నాటకములు

| | | |
|---|---|---|
| రంగూన్ రౌడి | సో॥ రా॥ | 1-0 |
| గంగావతరణము | డిటో | 1-0 |
| భీష్మబ్రహ్మచారి | డిటో | 1-0 |
| మహాభక్తవిజయము | డిటో | 1-0 |
| ధరణికోట (రెడ్డిప్రతాపం) | ,, | 1-0 |
| భోజకాళిదాసు | డిటో | 1-0 |
| సతీఅనసూయ | డిటో | 1-0 |
| కాలకేతనము | డిటో | 1-0 |
| సతీసక్కుబాయి | డిటో | 1-0 |
| తాజ్ మహల్ | డిటో | 1-0 |
| ప్రతాపరుద్రీయం | డిటో | 1-0 |
| సంగీతశశిరేఖ | డిటో | 0-12 |
| కోకిల | పా॥ ల॥ | 1-0 |
| విప్రనారాయణ | డిటో | 0-12 |
| రాధాకృష్ణ | డిటో | 1-0 |
| పాదుకాపట్టాభిషేకము | ,, | 1-4 |
| శ్రీకృష్ణతులాభారము | ము॥సు॥ | 1-0 |
| భక్తమార్కండేయ | ము॥సు॥ | 0-12 |
| భక్తమీరాబాయి | కే॥రా॥ | 1-0 |
| రంగూన్ మెయిల్ | సూ॥పా॥ | 1-0 |
| కచదేవయాని | ము॥సు॥ | 0-12 |
| రణతిక్కన | డిటో | 0-12 |
| చండిక | ము॥వెం॥ | 1-0 |
| లోభి | పా॥వి॥ | 1-0 |

### స్టేజి నాటకములు

| | | |
|---|---|---|
| సతిదేవి(దక్షాధ్వరం) | ము॥వెం | - |
| ద్రౌపదీవస్త్రాపహరణం | మ॥అ॥ | 1- |
| భక్తచోకామేళ | మ॥అ॥ | |
| కృష్ణలీల | డిటో | 1- |
| సత్యహరిశ్చంద్రీయం | బ॥ల॥ | 1 |
| బుద్ధిమతీవిలాసం | డిటో | |
| పత్నీ ప్రతాప్ అను అనసూయ | సో॥అ॥ | |
| చింతామణి | డిటో | |
| మధుసేవ | డిటో | 1 |
| జయంతజయపాలము | అ॥స॥ | 0- |
| రసపుత్రవిజయం | ఇ॥య॥ | 1 |
| రాణాప్రతాప్‌సింగ్ | డిటో | 1 |
| చంద్రగుప్త | నం॥శి॥ | 1 |
| రాణాప్రతాపసింహ | జం॥శి॥ | 1 |
| బొబ్బిలియుద్ధము | శ్రీ॥కృ॥ | 1 |
| కృష్ణలీల బళ్ళారి | కె॥సు॥ | |
| లవకుశ | డిటో | |
| సంపూర్ణభారతం బళ్ళారి | కె॥సు॥ | |
| రామదాసు బళ్ళారి | డి॥గో॥ | |
| శ్రీరామాంజనేయం | పి॥చి॥ | |
| బలిబంధనము | చం॥కే॥ | |
| మోడరన్ బి. ఏ. | య॥సూ॥ | |

ప్రాప్తిస్థానము :- కురుకూరి సుబ్బారావు అండ్ సన్స్

ప్రొప్రయిటర్సు, సరస్వతీబుక్ డిపో, బెజవాడ. (కృష్ణాజిల్లా